
www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

| తెలంగాణ | బుధవారం | 11 -02 -2026 | సంపుటి: 01 | సంచిక: 256 | పేజీలు: 08 | వెల :05/- | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి |
|---|---|---|---|---|---|---|---|
| Telangana | Wednesday | 11 -02-2026 | Volume: 01 | Issue: 256 | Pages: 08 | Cost :05/- | Editor: POLOJU SRINIVASA CHARY |



## ఫోన్ ట్యాపింగ్ ఇప్పటికీ జరుగుతోంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

- ప్రభుత్వ సమాచారం లీక్‌పై అనుమానాలు.
- కేసీఆర్ వద్ద ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయన్న ఆరోపణ.
- విచారణకు ప్రభుత్వం సీరియస్ మంత్రి పొంగులేటి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇంకా కొనసాగుతోందని, ప్రభుత్వంలో ఉన్న తమ అంతర్గత సమాచారం బయటికి ఎలా వెళ్తుందనే అనుమానం ఎప్పటి నుంచో ఉందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి **మిగతా 2 లో...**



## హైదరాబాద్‌లో స్వల్ప భూ ప్రకంపనలు


- గాజులరామారంమెట్‌ఖాన్‌గూడాలో కంపించిన భూమి.
- భయంతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు.

2

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

హైదరాబాద్‌లో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఉదయం సుమారు 10:10 గంటల సమయంలో గాజులరామారం పరిధిలోని మెట్‌ఖాన్‌గూడా ప్రాంతంలో భూమి కంపించినట్లు శబ్దం వినిపించిందని

- బరిలో 12,930 మంది అభ్యర్థులు.
- ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లోని 2,982 వార్డులకు ఎన్నికలు.
- ఓటు హక్కును ద వినియోగించుకోనున్నా 52.43 లక్షల మంది.




# మున్సిపల్ కు అంతా రెడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎటువైపు ఉండనుందో బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తంకానుంది. గత పది రోజులుగా హోరెత్తిన మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. బుధవారం పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం సోమవారం సాయంత్రం అయిదు గంటలకు అధికారికంగా ప్రచారం ముగిసింది. రాష్ట్రంలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లోని 2,982 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. మరో 14 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో 52.43 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 12,930 మంది తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ సైతం అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలపకపోవడం విశేషం. ఈ ఎన్నికల్లో మరో విశేషం సైతం నమోదైంది. మొత్తం అభ్యర్థుల్లో మహిళా అభ్యర్థులే అధిక సంఖ్యలో ఉన్నారు. మొత్తం 12,930 మందిలో పురుషులు 6,434 (49.76 శాతం)



మంది కాగా, మహిళలు 6,496 (50.24 శాతం) మంది.

అత్యధికంగా కరీంనగర్‌లో అభ్యర్థులు **మిగతా 2 లో...**

## సంక్షేమ పాలనపై ప్రజల విశ్వాసమే

# విజయానికి బలం

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

- స్థిరమైన నాయకత్వం.. బలమైన ముందడుగు.
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం.
- ఈ ఎన్నికలు కీలక మలుపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

స్థిరమైన పాలన, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకున్న అభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని, అదే ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన ఊపును అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పట్టణాభివృద్ధి చర్యలు ప్రజల నిత్య జీవితాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడిందని, అది ఎన్నికల ఫలితాల్లోనూ ప్రతిఫలించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయానికి సమన్వయంతో కూడిన నాయకత్వం, బూత్ స్థాయి క్రమశిక్షణ, క్షేత్రస్థాయిలో ఐక్యత అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ శ్రేణులంతా ఒకే లక్ష్యంతో, స్పష్టతతో పనిచేస్తే ఫలితం అనుకూలంగా ఉంటుందని సూచించారు. ప్రజలే కేంద్రంగా, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని, పట్టణ ప్రాంతాల ప్రగతికి ఈ ఎన్నికలు కీలక మలుపు అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. సంక్షేమం, ప్రజాపాలన, పారదర్శకతే కాంగ్రెస్ పాలనకు పునాది అని మరోసారి స్పష్టం చేశారు.




## మాదాపూర్ లో లంచం కేసు

**సబ్ ఇన్‌స్పెక్టర్ గంద్ర వినయ్ అరెస్ట్**

## అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక రద్దు

- మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి.
- కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ హత్య.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**



మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి రాజకీయంగా దుమారం రేపుతోంది. సోమవారం రాత్రి మహదేవప్ప ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో మక్తల్ 6వ వార్డు ఎన్నిక రద్దు చేశారు. మహదేవప్ప మృతిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్నాయి. **మిగతా 2 లో...**

# మున్సిపల్ కు అంతా రెడీ

మొదటిపేజీ తరువాయి...

అత్యధికంగా కార్పొరేషన్లలో కరీంనగర్‌లో మొత్తం 66 డివిజన్లకు గాను 398 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మున్సిపాలిటీలలో ఆదిలాబాద్‌లో 49 వార్డులకు గాను 314 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా కొడంగల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 34 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

**పార్టీల వారీగా చూస్తే..**

అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 2,948 (98.3 శాతం) స్థానాల్లో, బీఆర్ఎస్ 2,878 (96 శాతం) స్థానాల్లో, బీజేపీ 2,634 (87.3 శాతం) స్థానాల్లో పోటీలో నిలిచాయి. మరోవైపు స్వతంత్ర అభ్యర్థులు 2,786 (94 శాతం) స్థానాల్లో బరిలో నిలిచారు. జనసేన పార్టీ 332 (11.1 శాతం) స్థానాల్లో, మజ్లిస్ పార్టీ 282 (9.4 శాతం) స్థానాల్లో, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288 (9.6 శాతం) స్థానాల్లో, బీఎస్పీ 213 (7.3 శాతం) స్థానాల్లో, సీపీఐ 168 (5.6 శాతం) స్థానాల్లో, సీపీఎం 108 (4.2 శాతం) స్థానాల్లో, ఆప్ 38 (1.2 శాతం) స్థానాల్లో, ఐయూఎంఎల్ తొమ్మిది (0.3 శాతం) స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలో దింపాయి. టీడీపీ, వైఎస్సార్‌సీపీ పార్టీల నుంచి పలువురు నామినేషన్లు వేసినప్పటికీ, బీఫారాలు సమర్పించకపోవడంతో అవి తిరస్కరణకు గురయ్యాయి. మరోవైపు ఖమ్మం జిల్లాలో టీడీపీ అభ్యర్థులు ఇతర పార్టీల గుర్తులపై పోటీ చేస్తున్నారు.

**ఏకగ్రీవమైనవి ఇవే..**

మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయ, చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి (17వవార్డు), హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి(15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి(11), వై.కుసుమకుమారి(31), కట్టెబోయిన జ్యోతి(21), మెదక్‌లో గొడల మానస(32), వికారాబాద్‌లో అనంతరెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10) కాంగ్రెస్ పార్టీ తరఫున, అలంపూర్‌లో విక్రం(10), వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డు) బీఆర్ఎస్ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**పోటీలో 775 పోస్ట్ గ్రాడ్యుయేట్లు..**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న మొత్తం అభ్యర్థుల్లో 775 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉండడం గమనార్హం. గ్రాడ్యుయేట్లు 2,903 మంది, అండర్ గ్రాడ్యుయేట్లు 7,917 మంది కాగా, నిరక్షరాస్యులు 1,291 మంది.

# ఫోన్ ట్యాపింగ్ ఇప్పటికీ జరుగుతోంది


మొదటిపేజీ తరువాయి...

సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము మాట్లాడుకున్న కీలక అంశాలు, కాన్ఫరెన్స్ కాల్స్ కూడా బయటికి లీక్ అవుతున్నాయని పేర్కొన్నారు. మేము మాట్లాడుకుంటున్న కాన్ఫరెన్స్ కాల్స్ ఎవరో వింటున్నారనే అనుమానం ఉందని మంత్రి తెలిపారు. అవి బయటికి ఎలా లీక్ అవుతున్నాయో అర్థం కావడం లేదని, ఇది సాధారణ విషయం కాదని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన అంతర్గత చర్చలు కూడా బయటికి రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ మామిడి తోటలో కూర్చొని ఫోన్ ట్యాపింగ్ చేస్తూ తమ ఫోన్లు వింటున్నాడన్న అనుమానం తమకు ఉందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన పరికరాలు ఆయన వద్ద ఉన్నాయని భావిస్తున్నామని తెలిపారు. ఈ అంశాన్ని తమ ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కేసీఆర్ వద్ద ఉన్నాయని అనుమానిస్తున్న ఎక్విప్మెంట్‌ను బయటపెట్టే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరగాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. ఈ ఘటనతో పలు గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లలో నివసిస్తున్న ప్రజలు భయంతో ఒక్కసారిగా బయటికి పరుగులు తీశారు. కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొనగా, పిల్లలు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భూమి కంపించిన శబ్దం భూకంపం కారణంగానా లేక ఇతర పేలుడు పదార్థాల వల్లనో అన్న విషయంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తు న్నట్లు సమాచారం. భూ ప్రకంపనలపై స్పష్టత రావాల్సి ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు.



## మాదాపూర్‌లో లంచం కేసు

**- సబ్ ఇన్‌స్పెక్టర్ గండ్ర వినయ్ అరెస్ట్.**

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ గండ్ర వినయ్ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కేసు నంబర్ 2202/2025లో జారీ చేసిన నోటీసుల ప్రతులు ఇవ్వడం, భవిష్యత్తులో అరెస్ట్ చేయకుండా చూడటం పేరుతో ఫిర్యాదుదారుడి నుంచి రూ.50 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించిన సమయంలో అధికారులు దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అవినీతి నిరోధక శాఖ విజ్ఞప్తి చేసింది. లంచం డిమాండ్ చేసిన ఏ ప్రభుత్వ సేవకుడిపై అయినా చర్యలు తీసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని, అలాగే వాట్సాప్ నంబర్ 9440446106, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారులు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక రద్దు

మొదటిపేజీ తరువాయి...

మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మరణం ఆత్మహత్య కాదని, అది కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ హత్య అని బండి సంజయ్ ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు, అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అరాచకాలను ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదని, తమ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని, ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి ఘటనపై నిష్పక్షిక విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీజేపీ అభ్యర్థి చావుకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీజేపీ నాయకత్వం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. బీజేపీ నేత మహదేవప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహదేవప్ప బలవన్మరణం కేవలం ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ పార్టీ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపుల వల్ల జరిగిన దారుణమని ఆయన ఆరోపించారు. స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు భరించలేకే మహదేవప్ప ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అధికార మత్తులో కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు.



**మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్**

ఓ వ్యక్తి ప్రాణం పోవడానికి కారణమైన మంత్రి వాకిటి శ్రీహరిని తక్షణమే తెలంగాణ కేబినెట్ నుంచి తొలగించాలని, ఆయన్ను వెంటనే అరెస్ట్ చేయాలని రామచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో బీజేపీ కార్యకర్తల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉండి పోరాటం కొనసాగిస్తుందని రామచందర్ రావు స్పష్టం చేశారు.

## కారు సర్వీసు సెంటర్ లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

రాజేంద్ర నగర్ లో భారీ అగ్ని ప్రమాద ఘటనలో పలు కార్లు దగ్ధం అయ్యాయి. లక్షల్లో నష్టం వాటిల్లింది. ఘటన సోమవారం రాత్రి జరిగింది. స్థానిక మారుతి సుజుకి సర్వీస్ సెంటర్ లో ప్రమాద వశాత్తు మంటలు చెలరేగాయి. ఈ భవనం పక్కన ప్రక్కన అపార్ట్మెంట్ ఉండటం వల్ల అపార్ట్మెంట్ కి మంటలు వ్యాపించే పరిస్థితి తలెత్తింది. దాంతో అపార్ట్ మెంట్ వాసులంతా బయటకు వచ్చేసారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని అతి కష్టంతో మంటలను అదుపు చేసారు.



## కీసర శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**సీఎం రేవంత్ కు ఆహ్వానం అందించిన అధికారులు, అర్చకులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**



కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు2026" కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి గారికి ఆశీర్వచనలు అందించారు.

# కడప జిల్లాలో టూరిస్టు బస్సు బోల్తా

**కడప, ఫిబ్రవరి 10, వార్త వేదిక సూర్య:**

కడప జిల్లాలో పెనుప్రమాదం తప్పింది. 40 మంది భక్తులతో వెళుతున్న టూరిస్టు బస్సు జమ్మలమడుగు - కన్యతీర్థం ప్రధాన రహదారిపై ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు గాయపడ్డారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రైవేటు బస్సులో 40 మంది భక్తులు జమ్మలమడుగు మండలం కన్యతీర్థం దర్శనానికి వెళ్లారు అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని ఆలూరు రంగనాయకుల కోనకు బయలుదేరారు. ఈ క్రమంలో కొత్తగుంటపల్లె సమీపంలోని మలుపు వద్ద బస్సు స్టీరింగ్ అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రైల్వేకోడూరుకు చెందిన తొమ్మిది మంది భక్తులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# రంగారెడ్డి


## నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు

**- కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ.**




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 10(వార్త వేదిక సూర్య):** సీతాఫలమండి డివిజన్ కార్పొరేటర్‌గా రెండవసారి ఎన్నికై, నేటితో నా పదవీకాలం ముగుస్తున్న ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ ముందుగా నాకు ఈ అపూర్వమైన అవకాశం కల్పించిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ మీద, నాపై ఉంచిన విశ్వాసం నాకు ప్రజాసేవలో ప్రతి అడుగులో ప్రేరణగా నిలిచింది అని అలాగే సీతాఫలమండి డివిజన్ అభివృద్ధికి నిరంతరం అండగా నిలిచిన మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి మార్గదర్శనం, సహకారం లేకపోతే ఈ స్థాయిలో సేవ చేయడం సాధ్యమయ్యేది కాదు స్పష్టం చేశారు. నన్ను నమ్మి రెండుసార్లు గెలిపించిన సీతాఫలమండి డివిజన్ ప్రజలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని తెలిపారు వారి ఆశలు, వారి సమస్యలు, వారి ఆనందాలు అన్నీ తన జీవితంలో భాగమయ్యాయిఅని ప్రజల ప్రేమ, ఆప్యాయత, ఆదరణ నాకు ఒక శక్తిగా నిలిచాయి అని మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్షం, ఎండ అని చూడకుండా ప్రజల మధ్య తిరుగుతూ పార్టీ బలంగా నిలబడేందుకు చేసిన మీ కృషి అమూల్యమైనది అని కొనియాడారు, అలాగే నా ప్రజాసేవా ప్రయాణాన్ని ప్రజల వరకు నిజాయితీగా తీసుకెళ్లిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు ప్రజల సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాలను సమాజం ముందుకు తీసుకువచ్చిన మీ సహకారం మరువలేనిది అని అన్నారు ఇంకా మాట్లాడుతూ కార్పొరేటర్‌గా తన పదవీకాలం నేటితో ముగిసినా, ప్రజాసేవ మాత్రం ఎప్పటికీ కొనసాగుతుంది అని సీతాఫలమండి అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా లక్ష్యంగా ముందుకు సాగుతాను అని అన్నారు ఈ ప్రయాణంలో తనతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరానగర్ ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 10(వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మంగళవారం ఇందిరానగర్ రోడ్ నెంబర్ 2 లో అధికారులతో కలిసి పర్యటించారు, ఇందిరా నగర్ లో సీసీ రోడ్ పనులు జరుగుతున్న సమయంలో తవ్వుతుంటే సివరేజి లైన్ పగలడంతో స్థానికులు ఆమె దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జలమండలి, జి హెచ్ ఎం సి అధికారులతో పర్యటించి, సమీక్షించి నూతన సివరేజీ లైన్ వేసి సీసీ రోడ్ పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు పనులు త్వరిత గతిన చేయాలని అధికారులకు సూచించారు అలాగే ఇందిరనగర్ రోడ్ నెంబర్ 3లో జరుగుతున్న మ్యాన్ హోల్ నిర్మాణాలను పరిశీలించారు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు ప్రజల ఇబ్బంది కలగకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఎఈ వేణు, జలమండలి మేనేజర్ కుషాల్, స్థానిక నాయకులు శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయను

**కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 10(వార్త వేదిక సూర్య)ం: అభివృద్ధి విషయంలో వెనకడుగువేయనని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గురుద్వారా, రెజిమెంటల్ బజార్, శ్రీల హైట్స్ మారేడ్పల్లి, పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయం, కుమ్మరిగూడ ముత్యాలమ్మ కమాన్, రాజా రాజేశ్వరి ఆలయం, మోండా మార్కెట్ రోడ్, డొక్కలమ్మ కమాన్, శివాజీ నగర్ పలు ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీజేపీ పార్టీ తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలవడం ఖాయమని పేర్కొన్నారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.



## కబ్జా కోరల నుండి 30 కోట్ల విలువైన కాలనీ స్థలాలు విముక్తి

**హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీ వెంకటేశ్వర కాలనీ సభ్యులు**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ):** ప్రజల బాగుకోరి ప్రభుత్వ మరియు సంబంధిత సంస్థలు కేటాయించిన పార్కులు, కమిటీ హాళ్లు, ఇతర ప్రజా ఉపయోగ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా ఉండాలనే ఉద్దేశంతో నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ ప్రజలు సాగించిన న్యాయమైన పోరాటానికి హైడ్రా విభాగం సంపూర్ణ మద్దతు అందించి కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో సుమారు రూ. 30 కోట్ల విలువ గల 1250 గజాల పార్కు స్థలం, 800 గజాల కమిటీ హాల్ స్థలం, 600 గజాల సెప్టిక్ ట్యాంకు స్థలాలను ఆక్రమణల నుండి కాపాడుతూ ప్రజా ఆస్తుల పరిరక్షణలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రత్యేక చొరవ చూపారు. స్థానిక ప్రజల విజ్ఞప్తులకు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడంతో ప్రజా స్థలాలు తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి రావడం జరిగింది. ఈ సందర్భంగా నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు అందించిన సహాయ సహకారాలకు గాను ధన్యవాదాలతో కూడిన కృతజ్ఞతా అభినందనలు తెలిపారు. ప్రజల ఆస్తుల పరిరక్షణలో హైడ్రా చూపుతున్న నిబద్ధత అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పద్మ, శ్రీనివాసన్, శేషేంద్ర, శివ, హైదర్ అలీ, నరసింహారెడ్డి, నితీష్, ఘౌస్, వసంత్, గోపాల్, ఆరిఫ్, సుజాత, సీత, లావణ్య, ఉష, విజయలక్ష్మి, సుప్రియా, పారిజాత, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అనాథల ఆకలి తీర్చి.. ఆదర్శంగా నిలిచిన అబ్దేశి సదాలక్ష్మి: పుట్టినరోజున ఘనంగా అన్నదానం

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ) :** "నిజమైన సేవలోనే పరమార్థం ఉంది.. తోటివారికి సాయం చేయడంలోనే మానవజన్మ ధన్యమౌతుంది" అనే నినాదాన్ని నిజం చేస్తూ, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దేశి సదాలక్ష్మి తన పుట్టినరోజును ఆదర్శవంతంగా జరుపుకున్నారు. మంగళవారం శివరాంపల్లిలోని నైట్ షెల్టర్ లో జరిగిన ఈ వేడుకల్లో, ఆమె అట్టహాసాలకు తావివ్వకుండా అనాథల మధ్య సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ద్వారా వందలాది మంది అభాగ్యుల ఆకలి తీర్చి, తన ఉదారతను చాటుకున్నారు.

**సేవే మార్గం - సమాజమే లక్ష్యంగా**

పుట్టినరోజు అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, సమాజానికి తిరిగి ఇచ్చే ఒక గొప్ప అవకాశం అని సదాలక్ష్మి నిరూపించారు. రాజకీయాల్లో చురుగ్గా




ఉంటూనే, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గత కొన్నేళ్లుగా ఆమె చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం. మహిళా సాధికారత కోసం, అనాథల సంక్షేమం కోసం ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా అబ్దేశి సదాలక్ష్మి మాట్లాడుతూ... "అధికారం, పదవులు శాశ్వతం కావు.. మనం చేసే సేవ మాత్రమే ప్రజల గుండెల్లో నిలిచిపోతుంది. ఆకలితో ఉన్న అనాథ పిల్లల చిరునవ్వులో కనిపించే తృప్తి కోట్లాది రూపాయల ఆస్తులు ఇచ్చినా రాదు. సమాజ సేవలో భాగస్వామ్యం కావడం నా బాధ్యతగా భావిస్తున్న." అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మరియు గ్రేస్ సంస్థ ప్రతినిధులు ఆమెను ప్రశంసిస్తూ.. రాజకీయ క్షేత్రంలోనూ, సామాజిక సేవా రంగంలోనూ సదాలక్ష్మి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## రూ. 1.24 కోట్లతో శివరాంపల్లిబుద్వేల్‌గ్రీన్ సిటీల్లో సీసీ బీటి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

- డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ చేతుల మీదుగా రోడ్ల పనుల ప్రారంభం.
- మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు.
- నాణ్యమైన రహదారులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం.

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ) :** శివరాంపల్లి శిశుమందిర్ వద్ద రూ. 49 లక్షలు, బుద్వేల్ గ్రామం అలాగే గ్రీన్ సిటీ ప్రాంతాల్లో రూ. 75 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ బీటి రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ స్థానిక పార్టీ నేతలతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చన జయప్రకాశ్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నాణ్యమైన



రహదారుల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో నీరు నిలవకుండా, వాహనాలు, పాదచారులకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని, డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లపై అధికారులకు వినతిపత్రం

**వీధిదీపాలు, పరిశుభ్రత, దీపాలంకరణ, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని దేవాలయ కమిటీ డిమాండ్**

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ) :** జలపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ కాలనీలో వెలసిన ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని దేవాలయ కమిటీ సభ్యులు అధికారులను కోరారు. ఈ నెల 15, 16 తేదీలలో దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనున్న నేపథ్యంలో, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్‌లకు వినతిపత్రం అందజేశారు. శివరాత్రి సందర్భంగా జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రాత్రి జాగరణ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరవుతారని, అందుకు అనుగుణంగా అధికారులు సహకరించాలని దేవాలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## అధికార పార్టీ బెదిరింపులతో బీజేపీ అభ్యర్థి మృతి




- డీజీపీ కార్యాలయం ముట్టడించిన బీజేపీ శ్రేణులు.
- రాజేంద్రనగర్ డివిజన్ నాయకుల అరెస్ట్.

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య):** అధికార పార్టీ నాయకుల బెదిరింపుల కారణంగా బీజేపీ అభ్యర్థి మృతి చెందిన ఘటన రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ అనుమానాస్పద మృతి చెందడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో, అధికార పార్టీ నేతల బెదిరింపుల వల్లే మహదేవ్ ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణిచివేసే విధంగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని, ఎన్నికలసమయంలో ప్రతిపక్ష అభ్యర్థులపై భయభ్రాంతులు సృష్టించడం అన్యాయమని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయని విమర్శించారు. డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులను అరెస్టు చేసి సైబరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ జీ, సోల్కర్ రెడ్డి, బండారు బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, విజయ్ యాదవ్, అల్లి శివతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
హైదరాబాద్
బుధవారం, ఫిబ్రవరి 11, 2026

## శివరాంపల్లి పిల్లర్ నెం.274 వద్ద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కోరుతూ ఫిర్యాదు

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ):** శివరాంపల్లి పీవీ ఎన్ ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 274 వద్ద నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను తక్షణమే



పరిష్కరించాలని ఐక్యత వెల్ఫేర్ అసోసి యేషన్ నాయకులు మంగళవారంరాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో బస్టాప్‌తో పాటు యూ-టర్న్ ఉండటంతో రోజూ ట్రాఫిక్ తీవ్రంగా పెరుగుతోందని, దీనివల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజుకు వారు వివరించారు. అలాగే పిల్లర్ నెంబర్ 271 నుంచి 277 వరకు ఉన్న సర్వీస్ రోడ్డుపై వ్యాపార సముదా యాలకు వచ్చే వాహనదారులు రోడ్డు మీదే అక్రమంగా వాహనాలను పార్క్ చేయడంతో కాలనీ వాసులు, రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫుట్‌పాత్ వ్యాపారుల కారణంగా ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోందని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్, ఉపాధ్యక్షులు డి. ఆంజనేయులు, కార్యదర్శి ఎస్. శ్రీనివాస్, గణేష్‌లు ఇన్స్పెక్టర్‌కు వివరించారు. పలుమార్లు హెచ్చరిం చినప్పటికీ వ్యాపారస్తులు సూచనలను పట్టించు కోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను గమనించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజు స్పందిస్తూ, ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## ఐదేళ్లలో అత్తాపూర్ డివిజన్‌కు రూ.70 కోట్ల అభివృద్ధి

- రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణం ప్రజల సహకారంతోనే సాధ్యం.
- పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రజలకు కార్పొరేటర్ గౌరీశంకర్ కృతజ్ఞతలు.

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ):** అత్తాపూర్ డివిజన్‌లో గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి కొత్త మలుపు తిరిగిందని, ప్రజల నమ్మకమే తనకు ప్రధాన బలమని కార్పొరేటర్ మొంగ్ర సంగీత గౌరీశంకర్ అన్నారు. తన ఐదేళ్ల పదవీకాలం దిగ్విజయంగా పూర్తైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అత్తాపూర్ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో అప్పగించిన బాధ్యతను నిజాయితీగా, బాధ్యతా యుతంగా నిర్వర్తించేందుకు కృషి చేశానని తెలిపారు. "పదవి కోసం కాదుడ ప్రజల కోసం పనిచేశాను" అని ఆయన స్పష్టం చేశారు. డివిజన్‌లోని ప్రతి బస్తీ, కాలనీ, ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో సుమారు రూ.70 కోట్ల విలువైన రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణంలో రికార్డు స్థాయిలో పనులు జరిగాయని, ఏ ప్రాంతం అభివృద్ధి లేకుండా మిగలకుండా చూసినట్లు చెప్పారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు కూడా తుది దశకు చేరుకు న్నాయని, మరికొద్ది రోజుల్లో అవి పూర్తవు తాయని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యతపై ఎక్కడా రాజీ పడలేదని, ప్రజలకు దీర్ఘకాలిక ఉపయోగం కలిగే విధంగా పనులు చేపట్టామని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడం,



వర్షాకా లంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం, విద్యుత్ సరఫరాలో సమస్యలు తగ్గించడంలో అధికార యంత్రాంగం తనకు పూర్తిస్థాయిలో సహకరించిందని కార్పొరేటర్ తెలిపారు. అభివృద్ధి పనుల సమయంలో కొంత అసౌకర్యం ఎదురైనప్పటికీ, ప్రజలు సహనం చూపుతూ సహకరించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలిపారు. నిధుల మంజూరు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సహకరించిన పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నాయకులు, శక్తికేంద్రం నుంచి బూత్ స్థాయి వరకు పనిచేసిన కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. "అత్తాపూర్ డివిజన్ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ ప్రయాణం విజయవం తమైంది. భవిష్యత్తులో కూడా డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను" అని గౌరీశంకర్ తెలిపారు.

# యాదాద్రి భువనగిరి

## 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి.**

**వలిగొండ :ఫిబ్రవరి 10 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు,కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల రద్దుకై, విబి జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేస్తూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని,నూతన విద్యుత్ బిల్లుల చట్టాన్ని, నూతన విత్తన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని రిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన రెండోసారి కార్పొరేట్ల లాభార్జన ధ్యేయంగా వ్యవహరిస్తూ కార్మిక, రైతుల హక్కులను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేస్తుందని అన్నారు. యూపీఏ -1 వామపక్షాలతో కూడిన ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ విబి జి రాంజీ చట్టాన్ని తీసుకొస్తూ విధుల కేటాయింపును రాష్ట్రాలపై నెట్టుతూ తప్పుకునేందుకు కూలీలకు పనులు లేకుండా చేసేందుకు వ్యవహరిస్తుందని ప్రజలందరూ వీటన్నిటిని అర్థం చేసుకుని 12న జరిగే దేశ సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## ఆశీర్వదించండి... కాంగ్రెస్ ను గెలిపించండి

- ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి
- తడక .... తడాఖా ...
- మున్సిపల్ కాంగ్రెస్ చైర్ పర్సన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 10 ( వార్తా వేదిక సూర్య):** ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే మున్సిపల్ ను మరింతగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థి ,12 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు అన్నారు. మంగళ వారం పట్టణ కేంద్రంలోని 12 వార్డులో . చెయ్యి గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అండగా ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, అధికారంలో లేకున్నా గ్రామానికి సేవ చేసానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుగా తనకు అవకాశం వచ్చిందని , పాలకుడికా కాదు ప్రజలకు సేవ చేసే రుణం తీర్చుకుంటానని అన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే మున్సిపల్ ను ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ఆపదలో ఉన్నవారికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించానని, గ్రామాన్ని నమ్ముకుని సేవ చేస్తున్నానని. ప్రజాసేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , రాష్ట్ర మంత్రుల సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి జిల్లాలోనే భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

## తిరుపతి టైల్స్ గ్రానెట్స్ లో అగ్ని ప్రమాదం.

**మోత్కూరు: ఫిబ్రవరి 10 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తిరుపతి టైల్స్, గ్రానైట్స్ దుకాణంలో మంగళవారం నాడు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి సుమారు 6లక్షల రూపాయల నష్టం జరిగినట్టు ఆ దుకాణ యజమాని రవిశైని తెలిపారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సమయానికి సంఘటన స్థలానికి సకాలంలో చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## మెండు పూలమ్మ మృతికి సీపీఎం నివాళి.

**మోత్కూరు :ఫిబ్రవరి 10 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మండలం రాగిబావి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మెండు శేఖర్ రెడ్డి మాతృమూర్తి మెండు పూలమ్మ (72) మంగళవారం మృతిచెంధారు. ఆమె ఆకాల మృతదేహనికి సిపిఎం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామ శాఖ కార్యదర్శి పానుగుల రమేష్, యేన్నం వెంకట్ రెడ్డి, అరిగే సాయిలు,,పులుగం దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వలస ఓటర్లే కీలకంగా మారనున్న మున్సిపల్ ఎన్నికలు.

### - నేడే పోలింగ్ ఓటర్లు ఎటు వైపు మొగ్గు చూపునో.

**మోత్కూరు: ఫిబ్రవరి 10 (వార్త వేదిక సూర్య):** ఐదేళ్లకి ఒకసారి వచ్చే ఏ ఎన్నికలైన వలస ఓటర్ల కీలకంగా మారుతున్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో రాష్ట్రంలో పలుచోట్ల అతి తక్కువ ఓట్లతో గెలిచిన సర్పంచులు అనేక మంది ఉన్నారు. ఎందుకు ప్రధాన కారణం స్థానికంగా ఉండే ఓటర్లు జీవనోపాధి కోసం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ , ముంబై, చెన్నై అమెరికా వెళ్తున్న. ప్రజలు ఈ ఎన్నికల్లో భాగస్వాములై ఒక్క ఓటు, మూడు, 10,20 ,40 ఓట్లతో అనేక మంది అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీ 7 కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపాలిటీ , కార్పొరేషన్ నివాసాలు ఉండి వివిధ ప్రాంతాలకు జీవనోపాధి పొందుతున్న వలస ఓటర్లకు అభ్యర్థులు ఓటర్లకు రవాణా చార్జీలు చెల్లించి రప్పిస్తున్నారు. స్వేచ్ఛగా ఓటువేయాలి.... ఓటరు ఆలోచన చేయాలి. .ఓటరు ఎవరికి వేయాలి ఎందుకు వేయాలి. ఏమి చేస్తారని ఓటు వేయాలి. అన్న ప్రశ్నలకు సమాధానం పట్ల ఆసక్తి గల ఓటరు ఆలోచించుకోవాలి. ఎన్నికోబోయే పార్టీ , అభ్యర్థి మున్సిపల్ ప్రజల భవిష్యత్ తరాలకు కావల్సిన జీవన నాణ్యతను నిర్ణయించే శక్తి సామర్థ్యాలు ఉన్న. అభ్యర్థిని ఎన్నుకోవాలి. పట్టణ ఓటర్లు, యువత కూడా ఓటింగ్ లో పాల్గొనాలి. ఎన్నికలు లిమార్పుకు అవకాశం. ప్రజాస్వామ్యంలో మార్పు కోసం ఎన్నికలే ఓటర్లకు ఉన్న గొప్ప అవకాశం. ప్రతి



వయోజనులు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి. పోలింగ్ జరిగే ప్రదేశానికి సకాలంలో వెళ్లాలి ఓటు వేయడం సామాజిక రాజకీయ హక్కు రక్షణగా భావించాలి. మార్పు కోసం ప్రతిజ్ఞలు అవసరం . మార్పు కోసం ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయాలి. ప్రతి ఓటరు ఓటింగ్ లో పాల్గొనడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాలి. ఓటు ప్రభుత్వాలను నడిపించే శక్తిని చారిత్రకంగా చూస్తే ఓటు ప్రభుత్వాలను మార్చివేస్తుంది ఓటు వేయడం పౌర బాధ్యత ఓటరు మేల్కొనాలి. ప్రగతిశీల ప్రజల మధ్యలో ఉన్న నాయకులను ఎన్నుకుంటే ప్రజలకు న్యాయం జరుగుతుంది...ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎటువైపు తిప్పుతుందో ఈ నెల 11న ఓటింగ్ ద్వారా కొంత మేర తెలుస్తోంది.

## ఓటుతో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి.

**మోత్కూరు: ఫిబ్రవరి 10 (వార్త వేదిక సూర్య ):** 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ.. హామిలిచ్చి అధికారంలోకి వచ్చి, రెండేళ్లు దాటిన ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెబుతూ కాలం వెల్లడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని బారాస రాష్ట్ర నాయకులు, మోత్కూరు మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ డాక్టర్ నేవూరి ధర్మేంధర్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు ఆయన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మండల బారాస నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో 6 గ్యారెంటీ లు,420 హామీలిచ్చి నేడు ఒక్క హామీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. బారాస ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు,కార్యక్రమాలు అమలు చేయకపోగా అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయినప్పటికీ ఒక్క కొత్త పథకం అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమమైనా, పబ్లిక్ మీటింగ్ ఐనా తెలంగాణ జాతి పిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని,కె సి ఆర్ ను తిట్టకపోతే రేవంత్ రెడ్డికి పూట గడవటం లేదన్నారు. బారాస ప్రభుత్వ హయాంలో రైతు బంధు, రైతు భీమా ఆలస్యం జరగలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిందన్నారు పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని కె జి టు పి జి ,గురుకులాల ఏర్పాటు బారాస ప్రభుత్వం అందించింధని,కాంగ్రెస్ హయాంలో ఉన్న గురుకులాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మీ లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని నేటికి ఏ ఒక్కరికి ఇవ్వలేదని, పెన్షన్ 4 వేలు ఇస్తామని నేటి వరకు పాత పెన్షన్ ఇస్తున్నారని,మహిళలకు 2500 ఊసే ఎత్తడం లేదన్నారు. . బారాస హయాంలోనే మోత్కూరును గ్రామ పంచాయితీ నుంచి మున్సిపాలిటీ చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని,ఈ ఎన్నికల్లో బారాస, మిత్రపక్షమైన సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. ఈ సమావేశంలో మార్కెట్ మాజీ ఛైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బారాస మోత్కూరు, అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్,కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, నాయకులు తాటి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.



## పిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

### గుండు వెంకటనర్సు సిపిఎం మండల కార్యదర్శి.

**మోత్కూరు : ఫిబ్రవరి 10 (వార్తా వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలపై కార్మిక సంఘాలు పిబ్రవరి 12 తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం పార్టీ మోత్కూరు మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని,సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరించడాన్ని ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈ సార్వత్రిక సమ్మెను చేపట్టినట్లు తెలిపారు .దేశ ప్రజలందరూ ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారాలకు వేదిక కావాలన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా కొత్త విత్తనచట్టం, నూతన విద్యుత్ బిల్లు చట్టం సవరణ తేవడానికి వ్యతిరేకంగా రైతులు, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పనిహక్కును కాలరాస్తున్న దానికి నిరసనగా వ్యవసాయ కార్మికులు, ఉపాధికల్పనలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని ఆరోపించారు కార్మికుల హక్కులను కాలరాస్తున్న కార్మికులు చేస్తున్న సార్వత్రిక సమ్మెను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ కు సర్వం సిద్ధం.

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**మోత్కూరు: ఫిబ్రవరి 10 (వార్తా వేదిక సూర్య ):** మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల పోలింగ్ అన్ని ఏర్పాట్లతో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అడిషనల్ డీ ఆర్ డి ఏ ,సురేష్ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక వై.జే ఫంక్షన్ హాల్ లో ఎన్నిక సామగ్రిని పరిశీలించారు అనంతరం జరిగిన ఎన్నికలసమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈనెల11 నిర్వహించనున్న పోలింగ్ కొరకు సన్నదమైన ఎన్నికల సిబ్బంది.పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఈ కేంద్రాలకు పోలింగ్ సెంటర్లు 26. ప్రిసైడింగ్ అధికారులు 26 మంది విధులు 6 గురు రిజర్వులో ఉంటారన్నారు. వారితో పాటు 26 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు మరో 6 గురు రిజర్వ్ లో ఉంటారని పేర్కొన్నారు. ఓపిఓ లు 32 మంది గాక 32 మంది ని రిజర్వులో కేటాయించామని,. పోలింగ్ సిబ్బంది 126 మంది.సూక్ష్మ పరిశీలకులు 8 మంది విధులు నిర్వహిస్తారని,.17 కేంద్రాలకు గాను ఒక్కొక్క కేంద్రానికి ఇద్దరు చొప్పున పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొంటారన్నారు. రెండు జోన్లుగా ఏర్పాటుచేసి 7 రూట్ లను నిర్వహిస్తున్నారని, .ప్రతి బూత్ కు 2 బ్యాలెట్ బాక్సులు ఉండగా 10 బ్యాలెట్ బాక్సులు రిజర్వు ల్లో ఉంచుతారని, మున్సిపాలిటీలోని 12 వార్డుల ఓటర్ల సంఖ్య 14383 మంది ఉండగా,అందులో పురుషులు 7106,మహిళలు




7277 ఉన్నారని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవరైనా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామా అభివృద్ధి నా లక్ష్యం : సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్

*గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తా*



**మహేశ్వరం ఫిబ్రవరి 10 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండలం ఎన్ డి తండ గ్రామపంచాయతీ లో గ్రామం పరిశుభ్రంగా ఉండాలని సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజ్ మరమ్మతులు దగ్గర ఉండి నిర్వహిస్తున్నారు అలాగే ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడానికి దిమ్మె నిర్వహించారు , గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు, ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని గ్రామంలో వీధిలైట్లు, వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను వెంబడే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయం మహేశ్వరంలోనే కొనసాగించాలి

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**
**- సబ్ రిజిస్టర్ కార్యాలయం మహేశ్వరం నుండి తరలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం బి ఆర్ ఎస్ నాయకులు.**

**మహేశ్వరం ఫిబ్రవరి 10 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీసును తరలిపోకుండా ఆపాలని మహేశ్వరం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది మహేశ్వరం లో 1995నుండి కొనసాగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం మహేశ్వరం లోనే ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మహేశ్వరం నుండి ఈ యొక్క కార్యాలయాన్ని తరలించకూడదని ఒకవేళ తరలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, స్పష్టం చేశారు, ఇట్టి కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ దయ్యాల శీను, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దుద్దు క్రిష్ణ యాదవ్, ఎం ఏ ఫరీద్, ఆవుల కాడి శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**బి .దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**




**మహేశ్వరం ఫిబ్రవరి 10 వార్త వేదిక సూర్య:** మహేశ్వర మండలం మంకాల పారిశ్రామిక ప్రాంతం లో అఖిల భారత సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12న జయప్రదం చేయాలని కార్మికులతో ర్యాలీ, గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్, హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను పిలుపునివ్వడం జరిగింది. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసింది. మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డి దారిలో మళ్లీ తెచ్చే పనిలో ఉంది. విత్తన చట్టం దానిలో ఒకటి. కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుంది.మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు. ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారు. పోరాడి కొన్ని చట్టాలు సాధించుకున్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948) ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చింది. మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల వలన మన మన దేశంలో ఉన్న కార్మిక చట్టాలు బ్రిటిష్ వ్యతిరేకంగా భారతదేశంలో స్వతంత్రం వచ్చిన తర్వాత కొన్ని చట్టాలు పోరాట ఫలితంగానే వచ్చాయి ఈ చట్టాలని కాలరాయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం పన్నాగం పన్నింది. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు కార్మికులను బానిసలుగా చేయాలని పూనుకుంది. మరోపక్క రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మంకల్ ఈ సిటీలలో కాంట్రాక్టీకరణ పేరుతో కనీసం కాంట్రాక్టర్లు మాస్టర్ రూల్ లను కూడా పాటించకుండా కార్మికుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. దూరపు ప్రాంతాల నుంచి కార్మికులను తీసుకొచ్చి మూడు నెలల వరకు కూడా వేతనాలు కార్మికులకు చెల్లించకుండా ఈ చట్టాల పేరుతోటి కార్మిక శ్రమను దోచుకుంటూ పాతకాలంలో బానిసలు లాగా వెట్టి చాకిరి చేసుకుంటున్నారు. దీని స్వరూపమే నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గం అత్యధికమైన చైతన్యంతో కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాటానికి సన్నద్ధం కావాలని కాంట్రాక్టీకరణను వ్యతిరేకించాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రభుత్వం కాపాడాలని కార్మిక వర్గం కంకణం కట్టుకొని ఫిబ్రవరి 12 తారీకు అఖిలభారత సార్వత్రిక సమీన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు, వైట్ క్లిప్ జనరల్ సెక్రటరీ ఎన్ యాదగిరి, కల్పన, సుందరయ్య, సాయి కిషోర్, సానియా,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు 12 వేలకోట్లు విడుదల చేయాలి.

**యాదాద్రి భువనగిరి (వార్తా వేదిక సూర్య,):** రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, రాష్ట్ర అధ్యక్షులు మేడి . పాపన్న గారి. ఆదేశ అనుసారం . ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం. గొర్ల నరసింహ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ కు. 12 000 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళిత నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలు ఎస్సీ సంప్లా నిధులను ఎస్సీల అభివృద్ధికి కేటాయించకుండా కాళేశ్వరం మిషన్ భగీరథ మిషన్ . పనులకు నిధులు మళ్ళించి సబ్ ప్లాన్ . దుర్వినియోగం చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు



అన్యాయం చేసినారు ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తు ఎరిగి మాదిగ ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే కేటాయించి దళిత నిరుద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రాబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 35 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలను . మూసి వేయకుండా ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మేకల సంపత్ కొండగడప శంకరయ్య గట్టు లింగయ్య మేడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు20వ వార్డు లో గుణుగుర్తి శిరీష కిరణ్ ను గెలిపించాలని విజ్ఞప్తి .



**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 10 ( వార్తా వేదిక సూర్య ):** చిలుకూరు20వ వార్డు కొనుగుర్తి శిరీష కిరణ్ ను కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారంలో శిరీష కిరణ్ గడప గడపకు తిరుగుతూ అక్కా చెల్లి అన్న తమ్మి అమ్మ అంటూ ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు గెలిచిన వెంటనే 20 వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తు చేశారు ప్రజలంతా టిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ కారు గుర్తు ఓటు వేసి అభివృద్ధి చేసే భాగ్యం తన కల్పించాలని కోరారు ప్రజల వెంట ఎల్లప్పుడూ ఉంటానని ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని మీలో ఒక్కడిగా ఈ అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అందరి సహకారంతో టీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల వద్దకు వస్తున్నానని 20వ వార్డు లో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గునుగుర్తి శిరీష కిరణ్ విజ్ఞప్తి చేశారు

# అసంపూర్తిగా ఉన్న శ్మశాన వాటిక ను పూర్తి చేయండి

*సర్పంచ్ జెట్ట లత మహేశ్వర్*



**మోటకొండూర్ /వార్త వేధిక సూర్య :** మోటకొండూర్ మండలంలో ని కదిరేణిగూడెంలో గత నాలుగు సంవత్సరాలుగా శ్మశాన వాటిక నిర్మాణం పనులు పూర్తికాక అసంపూర్తిగా ఉండడంతో మృతుల కుటుంబ సభ్యులు శ్మశాన వాటిక స్నానాల గదులు శవ పేటికలు సరియైన రీతిలో ఉపయోగించుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేయించాలని ఆ గ్రామ సర్పంచ్ జెట్ట లత మహేశ్వర్ అధికారులను కోరుతున్నారు. కాంట్రాక్టర్ వేముల స్వామి శ్మశాన వాటిక నిర్మాణం కోసం డబ్బులు అడ్వాన్స్ తీసుకొని ఇంతవరకు పూర్తి చేయలేదని, వేముల స్వామిని విచారించగా ఎం బి కాలేదని పూర్తిగా డబ్బులు రాలేదని సాకులు చెబుతూ నాలుగు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.అప్పటి ఎంపీడీవో కదిరేనిగూడెంలో స్మశాన వాటిక నిర్మాణం కోసం ఏడున్నర లక్షలు అడ్వాన్స్ గా ఇవ్వడం జరిగిందని, గ్రామపంచాయతీ నుంచి 2 లక్షల60 వేల రూపాయలకు ఎం బి చేసినట్లు తెలిపారు. శ్మశాశాన వాటికలో ఇంకా బాత్రూమ్ లలో టైల్స్, ప్లంబింగ్ వర్క్, రూమ్స్ కి డోర్లు, ఫెన్సింగ్, గేట్, నీటి సౌకర్యం లాంటి మరమ్మతులు చేయాలని కోరారు.సంబందిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని శ్మశాన వాటిక నిర్మాణం పనులను పూర్తి చేయించాలని లత మహేశ్వర్ కోరారు.

# కారు గుర్తుకుఓటేసి కోటే శ్రీరాములుని గెలిపించాలని విజ్ఞప్తి.

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 10 ( వార్త వేదిక సూర్య ):** కారు గుర్తుకు ఓటేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థనీ గెలిపించాలని మొయినాబాద్ మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోటి శ్రీరాములు కోరారు మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా19వా వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోటే శ్రీరాములు కారు గుర్తుపై మీ వద్దకు వస్తున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదం మాకు ఎంతో అవసరం అన్నారు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ మొయినాబాద్ లో 19వ వార్డు సభ్యులుగా కోటి శ్రీరాములుకి ఈ అవకాశం ఇవ్వాలని కోరారు అభివృద్ధి సంక్షేమ పథకం గా ప్రజలకు సేవలు అందించే అదృష్టాన్ని ప్రజలు కల్పించాలని కోరారు ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మీ అందరికీ సేవ చేసే భాగ్యాన్ని లభిస్తుందని పేర్కొన్నారు గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలలో ఉండిపోయాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందో ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ ప్రజలకు పింఛన్లు ఇవ్వలేక పోయిందని కొత్త పింఛన్ల కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారని ప్రచారంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మహిళలు ఆనాటి కేసిఆర్ ఏ బాగుండే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి ఏమి చేయలేదని విమర్శించడం జరిగిందని తెలిపారు మళ్ళీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు తెలపడంతో ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు ఇంటింటి ప్రచారంలో అందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని తెలపడం ఎంతో ఆనందం ఇచ్చిందన్నారు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు చిలుకూరు మున్సిపల్ పరిధిలో కోటి శ్రీరాములునిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ప్రజలకు సేవ చేస్తా ఆశీర్వదిస్తే మున్సిపల్ ఎన్నికల్లో అడుగుపెడతా వార్డు ప్రజల విజ్ఞప్తి..

- జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గరుగురాజు 22వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి..
- ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఇప్పటికే కొనసాగుతున్నాయి గరుగురాజు..

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 10 (వార్తా వేదిక సూర్య ):** చిలుకూరు గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని చేసింది చాలా తక్కువ ఇంకా చేయాల్సింది ఉంది మొయినాబాద్ మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా గరుగు రాజును పోటీ చేస్తున్నారని గ్రామ ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ అమూల్యమైన ఓటును స్వతంత్ర అభ్యర్థి గరుగురాజు గౌను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా. గరుగు రాజు మాట్లాడుతూ చిలుకూరు గ్రామంలో జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని మరింత అవకాశం కల్పించాలని చిలుకూరు గ్రామ 22వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా ప్రజలను కోరేది ఏమిటంటే భారీ మెజారిటీతో ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు చిలుకూరు గ్రామం తో పాటు మండలంలోని ఆయా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు ప్రజాసేవ ప్రజల అభివృద్ధి కర్తవ్యం గా పనిచేస్తున్న అని పేర్కొన్నారు చిలుకూరు 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గౌను గుర్తుకు ఓటేసి గరుగురాజు ముదిరాజ్ ను అధిక మెజార్టీతో గెలుపొందించాలని ఆయన పేర్కొన్నారు.




## మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: డీజీపీ

**హైదరాబాద్, వార్త వేదిక సూర్య:** రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర పోలీసు శాఖ డీజీపీ రవి గుప్త తెలిపారు. ఎన్నికలు



శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అదనంగా 3 వేల మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించామని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు, గస్తీ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, ఎలాంటి భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావివ్వకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సృజనా సాధు సాధించిన ఈ విశిష్ట విజయాలు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

## ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 10(వార్త వేదిక సూర్య):** నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటరమణ కాలనీ నందు నివాసం ఉండే నాగరాజ్ సాధు మరియు గౌరి సాధు దంపతుల కుమార్తె సృజనా సాధు 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె ప్రస్తుతం కేఎల్ యూనివర్సిటీలో బీ.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ, వన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి.నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించారు. ఈ క్యాంప్ సందర్భంగా ఆమెకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డైరెక్టరేట్ జనరల్ కమండేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డు ఏ.పీ.మరియు తెలంగాణ డైరెక్టరేట్ మొత్తంలో కేవలం ముగ్గురు సభ్యులకే అందించబడటం విశేషం. ఇది ఆమె సాధించిన అత్యున్నత గౌరవానికి నిదర్శనం. అదనంగా ఆమెకు మాస్టర్ ఆఫ్ సెరిమనీస్ మెడల్ లభించగా, ఆమె ఆల్ ఇండియా మాస్టర్ ఆఫ్ సెరిమనీస్గా ఎంపికై, జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటారు. అలాగే రిపబ్లిక్ డే క్యాంప్‌లో భాగంగా ఆమె రాష్ట్రపతి భవన్ ను సందర్శించి, భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి, వాయుసేన అధిపతి, సేనాధిపతి, నౌకాదళ అధిపతి, అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రిలను కలుసుకోవడం ఆమెకు గర్వకారణంగా నిలిచింది. క్యాంప్ ముగింపు సందర్భంగా ఆమెకు లభించిన అవార్డులను తెలంగాణ రాష్ట్ర గౌరవనీయ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ స్వయంగా ప్రదానం చేశారు. దానిలో బాగంగా మంగళవారం వారు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుధీర్ రెడ్డి వారిని శాలువతో సన్మానించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సృజనా సాధు సాధించిన ఈ విశిష్ట విజయాలు కుటుంబ సభ్యులకు, విద్యాసంస్థకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాయి. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ సీనియర్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్, సతీశ్ యాదవ్ పాల్గొన్నారు.

# చిలుకూరు ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ ను గెలిపించాలని విజ్ఞప్తి.

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 10 (వార్త వేదిక సూర్య ):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామంలో గల 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జొన్నాడ రాధిక సత్యనారాయణ ను అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో ఉన్నానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. చిలుకూరు బాలాజీ టెంపుల్ లో మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి అభిమానించి గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు మరిన్ని చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు అందరూ సహకరించి ఆదరించి అభిమానించి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు సురంగల్ మున్సిపల్ 1వ వార్డులో ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ అభివృద్ధికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని జొన్నాడ రాధిక సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు జరగ నిన్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు జరుగుతాయని అన్నారు వాటికోసం తాను శాయశక్తుల ప్రజల అభివృద్ధి సంక్షేమ




అభివృద్ధి ఎంతో కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు శాయశక్తుల తోడ్పడుతానని తెలిపారు ఈ సదా అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని చేయి గుర్తుకు ఓటేసి 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రాధిక సత్యనారాయణ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే కాల యాదయ్య.చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ మండల పార్టీ అధ్యక్షులు మానేయ ఈ ప్రచార కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ టెంపుల్ గ్రామ ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ 60 గజాల ప్లాటు ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇప్పిస్తామని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అప్పుడు ఇచ్చిన ఇండ్లే ఇప్పుడు ఉన్నాయని తెలిపారు ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ ఓటేసి గెలిపించాలని రంజిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిర్మాణరంగ కార్మికుల బతుకులు నిర్వీర్యం చేస్తున్న కేంద్రం CITU

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి.
- భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేవళి యాదయ్య.

**నాంపల్లి ఫిబ్రవరి 10(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఉప్పరిగుడం గ్రామంలో ఈరోజు మంగళవారం భవన నిర్మాణ కార్మికుల్ని కలిసి ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాలు వాడటానికి అనుమతి ఇచ్చిన బిజెపి మోడీ సర్కార్ చూస్తుందని వారన్నారు మరోపక్క నిర్మాణంలో వాడే మోడీ సర్కులను ధరలు పెంచి సామాన్యుల ఇండ్ల నిర్మాణాలు తగ్గిపోయాయని వారన్నారు ఫలితంగా కార్మికులు చేతినిండా పని దొరకక అడ్డాల వద్ద పనులు కోసం ఎదురుచూపులు చూస్తున్న స్థితి ఉంది అని వారు ఆందోళన వ్యక్తం చేశారు సిఐటియు పోరాటాల ఫలితంగా బోర్డు నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టి ఆలోచనను తాత్కాలికంగా నాడు పక్కకు పెట్టి నేడు మళ్ళీ అమలు చేస్తూ జీవో నెంబర్ 12 ను ప్రభుత్వం విడుదల చేసిందని వారు మండిపడ్డారు బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్లు అడ్డాల సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను ఉపాధి హామీ కూలీలకు పొట్టను కొట్టే విబిజి రాంజీ చట్టాన్ని రైతు వ్యతిరేక విత్తన చట్టం విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలని రేపు సమ్మెని సబండ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని వారు తీర్పునిచ్చారు ఈ కార్యక్రమంలో నేర్లకంటి వెంకటయ్య, ఉడుత లింగయ్య, కొల్లూరు శ్రీను, కే వెంకటేష్ కే గిరి, కే లింగయ్య, కృష్ణ, శీను, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు



# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

- ♦ బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గం.
- ♦ 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందారు బాధ్యత ప్రభుత్వానిదే.
- ♦ బకాయిలు చెల్లించకపోతే ఉద్యమం.



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,వార్త వేదిక సూర్య:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌ను చెల్లించకుండా వారిని తీవ్ర మానసిక వేదనకు గురి చేయడం సరికాదని లేఖలో తీవ్రంగా తప్పుబట్టారు. పదవీ విరమణ చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ బెనిఫిట్స్ బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ప్రశాంతంగా జీవించాల్సిన ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించరాని నేరమని, ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే అన్ని బెనిఫిట్స్ చెల్లించి, సగౌరవంగా సన్మానించి పంపించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవితాంతం ప్రభుత్వం కోసం పనిచేశారని, చివరి దశలో వారిని ఇలాంటి పరిస్థితులకు నెట్టడం అన్యాయమని అన్నారు. తక్షణమే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేస్తూ, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ప్రకటించారు.



# స్మృతి మందాన సంపాదన షాకింగ్..

## కోట్లలో స్టార్ బ్యాటర్ ఆదాయం

ముంబై ఫిబ్రవరి 10: భారత మహిళా క్రికెట్ జట్టులో స్టార్ ఓపెనర్‌గా గుర్తింపు పొందిన స్మృతి మందాన ఆటతీరుతో పాటు ఆదాయ పరంగానూ సెన్సేషన్‌గా నిలుస్తోంది. 2025 మహిళల క్రికెట్ వరల్డ్‌కప్‌లో కీలక పాత్ర పోషించిన ఆమె, ప్రస్తుతం మహిళా క్రికెట్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న ఆటగాళ్లలో ఒకరిగా కొనసాగుతోంది. స్థిరమైన ప్రదర్శనలు, భారీ అభిమాన వర్గం, బ్రాండ్ విలువ పెరగడం వంటి కారణాలతో ఆమె సంపాదన గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం స్మృతి మందాన ఆదాయ వనరుల్లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్, మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్), అంతర్జాతీయ మ్యాచ్ ఫీజులు, అలాగే ప్రముఖ బ్రాండ్ల ప్రకటనలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. బీసీసీఐ గ్రేడ్ 'ఏ' కాంట్రాక్ట్ ద్వారా ప్రతి ఏడాది సుమారు రూ.50 లక్షలు అందుకుంటుండగా, మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఒక్క సీజన్‌కే దాదాపు రూ.3.4 కోట్ల వరకు ఆదాయం పొందుతోంది. అదనంగా స్పోర్ట్స్, ఫిట్‌నెస్, ఫ్యాషన్ బ్రాండ్లతో ఉన్న ఒప్పందాల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతోంది. సోషల్ మీడియా వేదికలపై భారీ ఫాలోయింగ్ కలిగిన మందాన, బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా ప్రముఖ కంపెనీలకు మొదటి ఎంపికగా మారింది. మహిళా క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణ కూడా ఆమె మార్కెట్ విలువ పెరగడానికి కారణమవుతోంది. ఆటలో స్థిరత్వం, ఆకర్షణీయమైన బ్యాటింగ్ శైలి, అభిమానులతో దగ్గర సంబంధం ఆమెకు అదనపు ప్లస్‌గా మారాయి. నిపుణుల అంచనాల ప్రకారం 2026 నాటికి స్మృతి మందాన నెట్ వర్త్ రూ.34 కోట్ల నుంచి రూ.40 కోట్ల మధ్య ఉండొచ్చని భావిస్తున్నారు. క్రీడల్లో ప్రతిభతో పాటు వ్యక్తిత్వంలోనూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఆమె, మహిళా క్రికెట్ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తూ యువ క్రీడాకారిణులకు ఆదర్శంగా మారుతోంది.

# టీ20 ప్రపంచకప్: ఆటగాళ్లకు బీసీసీఐ కీలక ఆదేశాలు.. కుటుంబాలకు 'నో'

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10: టీ20 ప్రపంచకప్ సందర్భంగా భారత క్రికెటర్లకు బీసీసీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్లతో పాటు వారి కుటుంబ సభ్యులు జట్టు హోటళ్లలో బస చేయడానికి అనుమతి ఉండదని బోర్డు స్పష్టం చేసింది. ఆటగాళ్ల ఏకాగ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. కుటుంబ సభ్యుల అనుమతిపై టీమ్ మేనేజ్‌మెంట్ స్పష్టత కోరినప్పటికీ, బోర్డు తన నిబంధనల ప్రకారమే ముందుకు సాగాలని నిర్ణయించింది. అయితే కుటుంబ సభ్యులు రావాలనుకుంటే, జట్టు ఏర్పాట్లకు భిన్నంగా స్వతంత్రంగా బస చేసుకోవచ్చని సమాచారం. బీసీసీఐ నియమావళి ప్రకారం 45 రోజులకు మించిన పర్యటనల్లో గరిష్టంగా 14 రోజులు, అంతకంటే తక్కువ వ్యవధి ఉన్న టూర్‌లలో 7 రోజులు మాత్రమే కుటుంబ సభ్యులకు అనుమతి ఉంటుంది. గతంలో జట్టు పేలవ ప్రదర్శనల నేపథ్యంలో ఈ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2024లో న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 0–3 తేడాతో ఓటమి, అలాగే 2024–25లో ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో 1–3 తేడాతో పరాజయం అనంతరం ఆటగాళ్ల దృష్టి పూర్తిగా ఆటపైనే ఉండేలా చర్యలు చేపట్టినట్లు సమాచారం. పర్యటనల సమయంలో ఆటగాళ్లు తప్పనిసరిగా జట్టుతోనే ప్రయాణించాలనే నిబంధనను కూడా బీసీసీఐ అమలు చేస్తోంది. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో భారత్ అమెరికాపై విజయంతో శుభారంభం చేసింది. తదుపరి మ్యాచ్ ఢిల్లీలో నమీబియాతో జరగనుండగా, ఈ నెల 15న కొలంబో వేదికగా పాకిస్థాన్‌తో కీలక పోరుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్ణయం జట్టు ప్రదర్శనపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆసక్తిగా మారింది.



# టీ20 వరల్డ్ కప్: కూనల పోరులో నెదర్లాండ్స్ ఘన విజయం



ఢిల్లీ ఫిబ్రవరి 10: టీ20 ప్రపంచకప్ 2026లో నెదర్లాండ్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయాన్ని సొంతం చేసుకుంది. గ్రూప్–ఏలో భాగంగా మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నమీబియాపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ బాస్ డి లీడ్ బంతితోనూ, బ్యాట్‌తోనూ రాణిస్తూ జట్టు విజయానికి ప్రధాన కారణమయ్యాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన నమీబియా జట్టు, నెదర్లాండ్స్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తట్టుకోలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులకే పరిమితమైంది. జాన్ నికోల్ లాఫ్టీ–ఈటన్ 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే మిగతా బ్యాటర్లు మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో బాస్ డి లీడ్, లోగాన్ వాన్ బీక్ చెరో రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును అదుపులో పెట్టారు. 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టుకు బాస్ డి లీడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 48 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 72 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షంగా మలిచాడు. కోలిన్ అకెర్‌మాన్ (32)తో కలిసి మూడో వికెట్‌కు 70 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. చివర్లో కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (18 నాటౌట్) వేగంగా ఆడటంతో నెదర్లాండ్స్ జట్టు మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే, 18 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఈ విజయంతో నెదర్లాండ్స్ టోర్నీలో శుభారంభం చేసింది. వికెట్ల పరంగా టీ20 ప్రపంచకప్ చరిత్రలో డచ్ జట్టుకు ఇదే అతిపెద్ద విజయంగా నిలిచింది. మరోవైపు నమీబియా తన తదుపరి మ్యాచ్‌లో గురువారం ఇదే వేదికపై డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# టీ20 ప్రపంచకప్‌లో భారత్‌పాక్ మ్యాచ్‌పై హాఫీజ్ కీలక వ్యాఖ్యలు




కొలంబో ఫిబ్రవరి 10: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగబోయే మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ హాఫీజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌లు ఎప్పుడూ క్రికెట్ అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తాయని, ఇలాంటి మ్యాచ్‌లు తప్పకుండా జరగాలని తాను కోరుకుంటానని తెలిపారు. ఈ నెల 15న కొలంబో వేదికగా ఇరుజట్లు తలపడనున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తొలుత భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన పాకిస్థాన్ ఆ తర్వాత నిర్ణయం మార్చుకోవడంతో కొద్ది రోజులుగా కొనసాగిన అనిశ్చితికి తెరపడింది. ఈ నేపథ్యంలో స్పందించిన హాఫీజ్, గతంలో ఆసియా కప్‌లో జరిగినట్లుగా కాకుండా ఇకపై భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌లు పూర్తిగా క్రీడాస్ఫూర్తితో జరగాలని ఆకాంక్షించారు. ఇరుజట్ల ఆటగాళ్లు కూడా ఈ దిశగా సహకరించాలని సూచించారు. భారత్‌పాకిస్థాన్ పోటీలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను ఆకట్టుకుంటాయని, ఈ మ్యాచ్‌లు క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తీసుకువస్తాయని హాఫీజ్ పేర్కొన్నారు. రాజకీయ అంశాలను క్రికెట్‌కు దూరంగా ఉంచాలని, క్రీడను కేవలం క్రీడగానే చూడాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు దేశాలు క్రికెట్ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై ఇరుదేశాల మధ్య మ్యాచ్‌లు తరచుగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేసిన హాఫీజ్, రాజకీయ కారణాలతో క్రికెట్‌ను ఆపడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 15న జరిగే మ్యాచ్ క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా నిలవాలని కోరుకున్నారు. ఆసియా కప్ తరహాలో ఉద్రిక్తతలు కనిపించకూడదని, అలాంటి పరిస్థితులు ఉంటే మ్యాచ్‌ను చూడకపోవడమే మంచిదని వ్యాఖ్యానించారు. గత ఏడాది ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మూడుసార్లు తలపడగా అన్ని మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. అయితే పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఓ మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు కరచాలనం చేయకపోవడం, ఫైనల్ విజయం తర్వాత టీమిండియా పీసీబీ చీఫ్ మోహసిన్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ స్వీకరించకపోవడం వంటి ఘటనలు వివాదానికి దారితీశాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే హాఫీజ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.



# 'రౌడీ జనార్ధన'తో కీర్తి సురేశ్ సందడి ఖుషీ అవుతున్న ఫ్యాన్స్



హీరోయిన్‌గా తక్కువ సమయంలోనే స్టార్‌డమ్ అందుకున్న కీర్తి సురేశ్ మరోసారి టాలీవుడ్‌లో సందడి చేయడానికి సిద్ధమవుతోంది. 'దసరా' సినిమా తర్వాత తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు చేయని ఆమె, ప్రస్తుతం తమిళ సినిమాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగులో ఆమె నుంచి కొత్త సినిమా ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' సినిమాలో నటించేందుకు కీర్తి సురేశ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కీర్తి సురేశ్ జోడీ తొలిసారి తెరపై కనిపించనుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ఒక్కసారిగా బజ్ పెరిగింది. తెరపై ఈ జోడీ కొత్త ఫ్రెష్ ఫీల్ ఇస్తుందని అభిమానులు భావిస్తున్నారు. 'దసరా' తర్వాత తెలుగులో సరైన హిట్ రాకపోవడంతో కీర్తి సురేశ్ ఎంపికలపై అభిమానుల్లో కొంత అసంతృప్తి కనిపించినప్పటికీ, ఈ సినిమా ఆమెకు మంచి కమ్బ్యాక్ అవుతుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రంలో నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. విజయ్ దేవరకొండకు, కీర్తి సురేశ్‌కు ఈ సినిమా మరో విజయాన్ని అందిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విశ్వక్ సేన్ అనుదీప్ 'ఫంకీ'కి సెన్సార్ క్లియర్ ఫిబ్రవరి 13న రిలీజ్




మాస్ కా దాస్ విశ్వక్ సేన్, 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'ఫంకీ' విడుదలకు సిద్ధమైంది. ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని సర్టిఫికేట్‌ను పొందింది. సినిమా రన్‌టైమ్‌ను 128 నిమిషాలుగా ఖరారు చేసినట్లు మేకర్స్ వెల్లడించారు. ఇండస్ట్రీ నేపథ్యంలో సాగే సెటైరికల్ కామెడీగా రూపొందిన ఈ చిత్రంలో విశ్వక్ సేన్ ఫిల్మ్ డైరెక్టర్ పాత్రలో కనిపించనుండగా, కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'యమ యమ్మ' పాట, ఫన్నీ ట్రైలర్ ప్రేక్షకుల్లో మంచి స్పందనను దక్కించుకుని సినిమాపై అంచనాలను పెంచాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ 4 సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి. వాలెంటైన్స్ వీకెండ్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న 'ఫంకీ' పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో అఖిరా నందన్ ఎంట్రీ?



టాలీవుడ్‌లో గత కొంతకాలంగా వినిపిస్తున్న ఆసక్తికర వార్తల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనయుడు అఖిరా నందన్ వెండితెర అరంగేట్రం అంశం ప్రధానంగా నిలుస్తోంది. ఇప్పటికే తన వ్యక్తిత్వం, ఎత్తు, స్టైల్‌తో అభిమానుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అఖిరా హీరోగా ఎప్పుడు పరిచయం అవుతాడా అని మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ లాంచ్‌కు మాస్ దర్శకుడు కాకుండా ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల పేరు వినిపించడం ఇప్పుడు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా స్టార్ కిడ్స్ కమర్షియల్ లేదా మాస్ ఎంటర్‌టైనర్లతో ఎంట్రీ ఇవ్వడం ఆనవాయితీగా ఉన్నా, అఖిరా కోసం బలమైన కథా నేపథ్యం ఉన్న సినిమాతో ప్రారంభం చేయాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే కంటెంట్ ఆధారిత చిత్రాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ములకు ఈ బాధ్యత అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, గతంలో పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణంపై శేఖర్ కమ్ముల చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో మళ్లీ చర్చకు దారితీస్తున్నాయి. అయితే సినిమా ఒక కళగా చూడాల్సిందేనని, వ్యక్తిగత అభిప్రాయాలకు సినిమాతో సంబంధం ఉండదని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, అఖిరా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకుంటున్న వీడియోలు చూసి అతను మాస్ హీరోగా కనిపిస్తాడని అభిమానులు భావించినప్పటికీ, శేఖర్ కమ్ముల శైలి అతన్ని ఫ్యామిలీ ఆడియన్స్‌కు కూడా చేరువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడే వరకు ఇది కేవలం ప్రచారంలో ఉన్న వార్తగానే చూడాలని సినీ వర్గాలు సూచిస్తున్నాయి.

# జోర్డాన్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్' యాక్షన్ షూట్ ప్రశాంత్ నీల్ గ్రాండ్ ప్లాన్




టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో కొనసాగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై భారీ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయ్యిన అనంతరం ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించేందుకు యూనిట్ సిద్ధమవుతోంది. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ చిత్రాల్లో ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో ప్రశాంత్ నీల్ స్క్రిప్ట్ దశ నుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ ముందుగానే ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో విశేషం. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన్' చిత్రాన్ని ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

# ఓటీటీలో ఐశ్వర్య రాజేశ్ క్రైమ్ థ్రిల్లర్ 'ప్లాన్ బి'కి మళ్లీ క్రేజ్



తమిళ, తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్ సినిమాలకు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యేక ఆదరణ కొనసాగుతోంది. ఆమె ఎంచుకునే కథలు, పాత్రల్లో సహజమైన నటన కారణంగా ఆమె సినిమాలను మళ్లీ మళ్లీ చూసే ప్రేక్షకులు ఉన్నారు. 'ఫర్హానా', 'డ్రైవర్ జమున', 'సొపన సుందరి', 'రన్ బేబీ రన్' వంటి చిత్రాల సరసన ఇప్పుడు 'ప్లాన్ బి' (థిట్టమ్ ఇరాండు) కూడా ఓటీటీలో మంచి స్పందన పొందుతోంది. 2021లో రూపొందిన ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో సాగుతుంది. 'థిట్టమ్ ఇరాండు' అంటే 'రెండో వ్యూహం' అనే అర్థం ఉండగా, ఓటీటీలో 'ప్లాన్ బి' పేరుతో కూడా అందుబాటులో ఉంది. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్ పోలీస్ అధికారిగా కనిపిస్తూ కథను ముందుకు నడిపిస్తుంది. కథ ప్రకారం, కొత్తగా విధుల్లో చేరిన పోలీస్ ఆఫీసర్ అధీరా చిన్ననాటి స్నేహితురాలు అదృశ్యమవ్వడంతో కేసు విచారణ ప్రారంభిస్తుంది. అనంతరం కాలిపోయిన కారులో ఆమె మృతదేహం లభించడం కేసును మరింత మిస్టరీగా మారుస్తుంది. బాధితురాలి భర్తకు శత్రువులు లేరని చెప్పడంతో కేసు మరింత క్లిష్టంగా మారుతుంది. చివరికి ఈ మిస్టరీని అధీరా ఎలా ఛేదిస్తుంది అనేదే కథాంశం.

అనూహ్యమైన ట్విస్ట్‌తో సాగే ఈ సినిమా క్రైమ్ థ్రిల్లర్‌లను ఇష్టపడే ప్రేక్షకులు ఓటీటీలో తప్పకుండా చూడదగిన చిత్రంగా నిలుస్తోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY,** and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.NO 1-32 Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252, Published at H.NO 1-32, Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252., **EDITOR : POLOJU SRINIVASA CHARY. RNI NO : TGTEL/25/A0305,** Cell : 9985389183., **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**